RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## పట్టపగలు వ్యక్తి దారుణ హత్య



## లాభాల్లోకి వచ్చిన దేశీయ స్టాక్ మార్కెట్లు

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 3. సంచిక :228 మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



## రేవంత్‌కు కెసిఆర్ అండదండలు

ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం

బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు



ప్రభుత్వ అరాచకాలను మరింతగా

## ఎండగడతాం

రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలను, అన్యాయాలను రానున్న రోజుల్లో మరింతగా ఎండగడతామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. భారాస రజతోత్సవ సభను విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్



అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం

బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను

ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత

నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి


జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

అణగారిన వర్గాల అభ్యున్నతితోనే సమాజంలో మార్పు వామపక్ష తీవ్రవాదాన్ని తమ ప్రభుత్వం సామాజిక సమస్యగానే పరిగణిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్ణయించింది. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్రానికి లేఖ రాసే కంటే ముందు తమ పార్టీ అధిష్ఠాన నిర్ణయం తెలుసుకోవాలని అభిప్రాయానికి

### పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్:హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.





సిఎస్‌గా రామకృష్ణారావు

## నియామకం



## సిఎం రేవంత్ భయానికే అసెంబ్లీకి కెసిఆర్ డుమ్మా

కాంగ్రెస్‌ను పొగిడి..ఇప్పుడు విమర్శలా మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు

దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు

ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

పాక్ గుండెల్లో గుబులు.. ఉగ్రవాదులను తరలిస్తున్న దాయాది సైన్యం? పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు నిఘావర్గాల సమాచారం.



## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు

మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ

పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే.





పద్మభూషణ్ అందుకున్న

## బాలకృష్ణ

రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

# నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

అభివృద్ధి పనులకు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపనలు

**నల్లగొండ, ఏప్రిల్ 28 .మనసాక్షి**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా తో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు,6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. అంతేకాక 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేశారు.పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను తిలకించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నల్గొండ జిల్లాలో

మిగతా 2లో





## అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ

పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి.

# పట్టపగలు వ్యక్తి దారుణ హత్య

**పెద్దపల్లి, ధర్మారం, ఏప్రిల్, 28 , మన సాక్షి :**
పట్టపగలే మార్కెట్లో అందరూ చూస్తుండగానే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది ఓ వ్యక్తి మరో వ్యక్తిని అతి కిరాతకంగా పొడిచి చంపడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ మార్కెట్లో ఈ ఘటన చోటు చేసుకుంది పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పొలం కుమార్ ను ధర్మారం మండలం



దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడి తో పాటు ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియా ల్సి ఉంది. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని భావిస్తున్నారు.

# నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం





ఎలాంటి ఇరిగేషన్ పనులు చేపట్టలేదని తెలిపారు . ఎన్నో ఏళ్ల నుండి రైతులు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు మొదలుపెట్టామన్నారు. అలాగే హై లెవెల్ కెనాల్ కు 442 కోట్లు మంజూరు చేశామని ,పిల్లాయ పల్లి కాలువ ,శివన్న గూడెం నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ తప్పనిసరిగా మంజూరు చేస్తామని ప్రకటించారు. మూసిని పునరుద్ధరణ చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులకు మేలు చేస్తామన్నారు. తమ హయాంలోనే ఎస్ఎల్బిసిని పూర్తిచేస్తామని తెలిపారు. దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు ,మరో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తిచేస్తామని, అలాగే ఐటిపాముల లిఫ్ట్ పనులు కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మేలు చేసే నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి అతి త్వరలోనే స్టేజి వన్ ద్వారా సాగు నీరు ఇస్తామన్నారు .అలాగే రాచకాలువ పనులు పూర్తి చేస్తామని, గంధమల్ల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణపూర్ ,చౌటుప్పల్ కు కాల్వ విస్తరించి నిరందిస్తామన్నారు. పెళ్లిపాకల, గాజుపేట లిఫ్ట్ ఇరిగేషన్ నుచేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. దేవాదుల నుండి తుంగతుర్తికి సాగునీరు తెస్తామని, ఎస్సారెస్పీ ప్రాజెక్టును పునరుద్ధరణ చేసి నీళ్లు పెంచుతామని తెలిపారు.ఇరిగేషన్ ప్రాజెక్టులపై రెండు నెలలకోకసారి సమీక్షిస్తామన్నారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 66.7 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని, యాసంగి ధాన్యం కలుపుకుని మొత్తం 2,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించామని ,స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా ధాన్యం పండించామని, అంతేకాక సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు వంటివి పూర్తి చేయలేదని, అలాగే ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ,రేషన్ కార్డుల పై దొడ్డు బియ్యం ఇచ్చారని, తాము సన్నధాన్యాన్ని ఉచితంగా 85 జనాభాకు ఆరు కేజీల చొప్పున ఇస్తున్నామని, ఎక్కువ శాతం జనాభా కు ఉపయోగపడే పథకం సన్నబియ్యం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తామని, రాష్ట్రంలో పండించిన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని, నల్గొండ నుండి ఫిలిప్పీన్స్ కు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు . రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 36 కోట్ల రూపాయలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం అదనపు బ్లాకుకు శంకుస్థాపన ,సుమారు 50 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేయడం సంతోషమని తెలిపారు.

తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కలెక్టర్ కార్యాలయం అయిందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పెరగడం, కార్యాలయాలు పెంపు వల్ల ప్రస్తుతం ఉన్న కలెక్టర్ సరిపోదని,దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 36 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 9 నెలల్లో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు .ఈ భవన నిర్మాణం పూర్తయితే ఇది వరకే బయట ఉన్న డీఈఓ ,డిఎంహెచ్ కార్యాలయాలు సైతం జిల్లాబ్ కలెక్టర్ కార్యాలయానికి వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పథకాన్ని ఇస్తున్నదని, ప్రతినెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని,దీనితోపాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులలో భాగంగా 1600 కోట్ల రూపాయలు మంజూరు చేసామని, అవసరమైతే మళ్లీ మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రణాళిక ప్రకారం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , శాసనమండలి సభ్యులు నెల్లి కంటి సత్యం, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ,డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రులు 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మండ్ల కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు.సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రదర్శన ఇచ్చారు.



# అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

హైదరాబాద్:మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశిరచుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశిరచుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత పక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు- చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటు-ంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు,

మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ- వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు- చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు- చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

# ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలను, అన్యాయాలను రానున్న రోజుల్లో మరింతగా ఎండగడతామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. భారాస రజతోత్సవ సభను విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ రాష్ట్ర నాయకులతో కేటీఆర్ సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "లక్షల సంఖ్యలో ప్రజలు సభకు హాజరై, కేసీఆర్ నాయకత్వం పట్ల అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించారు. ఎల్కతుర్తి సభ ద్వారా భారాస మరోసారి అధికారంలోకి రాబోతోందని స్పష్టమైంది. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద బహిరంగ సభల్లో ఒకటిగా ఈ రజతోత్సవ సభ నిలిచిపోతుంది. ట్రాఫిక్ నిర్వహణలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం విఫలమైనప్పటికీ.. లక్షల మంది ముందే సభాప్రాంగణానికి చేరుకోవడం.. తెలంగాణ ప్రజల నిబద్ధతకు నిదర్శనం. ఈ భారీ బహిరంగ సభను పక్కా ప్రణాళికతో, ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతం చేయగలిగాం. ఈ సభ రజతోత్సవ కార్యక్రమాలకు కేవలం ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలి. ప్రజలను చైతన్యపరిచేలా, ప్రభుత్వ వైఫల్యాలను, దోపిడీ చర్యలను మీడియా ద్వారా ఎండగట్టాలి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కేటీఆర్‌కు స్వల్ప గాయం తాను జిమ్‌లో వర్కవుట్ చేసే క్రమంలో వెన్నుపూసలో డిస్క్‌కు స్వల్పంగా గాయమైనట్లు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. 'ఎక్స్'లో సోమవారం ఈ విషయంపై ఆయన పోస్ట్ చేశారు. "డిస్క్ గాయమైంది. వైద్యులు కొద్దిరోజులు బెడ్‌రెస్ట్ తీసుకోవాలని సలహా ఇచ్చారు. తద్వారా త్వరగా కోలుకోవడానికి వీలవుతుందని చెప్పారు. త్వరలో పూర్తి ఆరోగ్యంతో మీ ముందుకు వస్తాను" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సిఎం రేవంత్ భయానికే అసెంబ్లీకి కెసిఆర్ డుమ్మా

సంగారెడ్డి: గాంధీ కుటుంబంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భయానికే కేసీఆర్ అసెంబ్లీకి పోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్‌ను కడిగేస్తాడు అని భయం పట్టుకుందన్నారు. అది తప్పించు కోవడానికి అసెంబ్లీకి పోవడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులు అని జగ్గారెడ్డి అన్నారు. కానీ..
రేవంత్, కేసీఆర్ సభలో ఎదురు పడండి తెలంగాణ శాసనసభ ఎట్లా ఉంటాదొ చూద్దాని సవాల్ విసిరారు. నిన్న రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. గాంధీ కుటు-ంబం కోసం నెలలు నెలలు వెయిట్ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చే వరకు గాంధీ కుటు-ంబం హీరో అని కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత డబ్లికెట్ గాంధీలు అయ్యారా? అని ప్రశ్నించారు. ప్రజల పట్ల కాంగ్రెస్ హీరో అని.. ప్రతిపక్షానికి విలన్ అన్నారు. బీఆర్ఎస్ ఉనికి కాపాడుకునే పనిలో సభలో జరిగిందన్నారు.. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులని జగ్గారెడ్డి అన్నారు. ఇప్పుడు గతాన్ని మర్చిపోయి మాట్లాడారని.. డుబ్లికెట్ గాంధీలు అనడం ఆశ్చర్యం అనిపించిందని జగ్గారెడ్డి చెప్పారు. కేసీఆర్ తెలంగాణ నినాదం నుంచి వెనక్కి తగ్గాలని అనుకున్న సమయంలో ఆయన్ని లేపింది కాంగ్రెస్ నేతలే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన జరగాలి అని మా పార్టీ నేతలే వెనక నిలబడి నడిపించారన్నారు. కాంగ్రెస్ నాయకత్వం వెనకాల లేకుంటే కేసీఆర్ దీక్ష జరిగేది కాదు.. ఇది వాస్తవం విమర్శ కోసం చెప్పడం లేదు. రాహుల్ గాంధీ పై కేసీఆర్ మాట జారాడు. మీ మాట పై మీకే విలువ లేదా..? సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు అని చెప్పింది నువ్వే కదా..? రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చేయండి అని చెప్పిన తర్వాతే ... పక్రియ మొదలైంది. అప్పుడేమో.. రాహుల్..సోనియా గాంధీ దేవుళ్ళు అన్నావు. ఇప్పుడు కేసీఆర్ కడుపు నిండి ఉన్నది కాబట్టి దయ్యాలు అయ్యారా ఇవాళ. కేసీఆర్ అనవసరంగా మాట తూలుతున్నారు. నీ పార్టీకి నువ్వు ఎట్లా ప్రచారం చేశావో.. మా పార్టీకి రాహుల్ గాంధీ ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలి. బేషరతుగా క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కానీ ఈ వయసులో ఇంత దిగజారి మాట్లాడుదు అవసరమా..? ఎథిక్స్ తో రాజకీయాల్లో ఉన్న కుటుంబం కేవలం రాహుల్ గాంధీ కుటుంబమే. బ్రిటిష్ పాలన లో కూడా లక్షల కోట్లు- ఆస్తులు ధారాదత్తం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. బీఆర్ఎస్ ఢిల్లీకి సంచులు మోయలేదా..? ఢిల్లీ.. ఒరిస్సా.. పంజాబ్.. కర్ణాటక.. తమిళనాడు.. డబ్బులు పంపింది నువ్వు కాదా..? ఆరేడు రాష్ట్రాలకు సంచులు పంపింది కేసీఆర్ కాదా..?అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

శ్రీనగర్: ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి ట్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి
వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు.

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం



**శ్రీనగర్:** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.
పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో
రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు.
ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది.
ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

# లాభాల్లోకి వచ్చిన దేశీయ స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ:దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత సెషన్‌లో సూచీలు పహల్గాంలో ఉగ్రవాదుల దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తల కారణంగా మార్కెట్లు- పతనమయ్యాయి. అయితే, వారంలో తొలిరోజైన సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. విదేశీ పెట్టు-బడులు కొనసాగడం.. బ్లూ చిప్ స్టాక్స్ రాణించడంతో మార్కెట్లు- లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ సెన్సెక్స్ 79,343.63 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ వెనక్కి తగ్గకుండా వరుస సెషన్లలో లాభాల్లో ట్రేడయ్యింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 80,321.88 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 1,005.84 పాయింట్ల లాభంతో 80,218.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 272.90 పాయింట్లు- పెరిగి.. 24,312.25 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,877 షేర్లు లాభపడ్డాయి. మరో 1,961 షేర్లు పతనయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ -టె-క్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రా-టె-క్ సిమెంట్, హెచ్‌యూఎల్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది. ఐటీ- మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి 3శాతం పెరిగాయి

# రేవంత్‌కు కెసిఆర్ అండదండలు



హైదరాబాద్:రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని

ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్ లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపి ఆ తరవాత వాళ్ళను చంపింది నిజం కాదా... ఆ ప్రభుత్వంలో మీరు కూడా భాగస్వాములే కదా? తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటు-న్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఆధ్యాత్మిక, దైవచింతన ప్రతి ఒక్కరిలో పెంపొందాలి

## మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రా తీర్థులు

**నారాయణపేట రూరల్,ఏప్రిల్ 28, మన సాక్షి :**



కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ని కొలిచిన వారికి బొంగుబంగారంగా నిలుస్తున్నారని మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు అన్నారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని నరసాచలంలో శ్రీ భూ వెంకటేశ్వర స్వామి 50 సంవత్సరాల ప్రతిష్టాపన స్వర్ణోత్సవ వేడుకలను సోమవారం మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రా తీర్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకు ముందు స్వామివారిని సింగారం చౌరస్తా నుండి కోటకొండ గ్రామంలో పూర్ణకుంభంతో నరసాచాల సేవా సమితి సభ్యులు మంగళ వాయిద్యాలు, మేళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి పూల వర్షం కురిపించారు. ఆలయంలో పూజా కార్యక్రమాలతో పాటు మూలరాముల సంస్థాన పూజ మంత్రాలయం పీఠాధిపతి చేతులమీదుగా కొనసాగింది. అనంతరం సభను ఉద్దేశించి మంత్రాలయం పీఠాధిపతి మాట్లాడుతూ దేవుడు అంటే తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి, గురువు అంటే శ్రీ రాఘవేంద్ర స్వామి అని కొలిచిన భక్తులకు కోరిన కోరికలు తీరుస్తూ కష్టాలను తొలగిస్తున్నారని అన్నారు. కొడ్లి ఆక్షోభ్య తీర్థ మఠాధితులు రకు ప్రేమ తీర్థుల శిష్యులైన ఇట్టిగి అనంత ఆచార్యులు, అప్పటి కోటకొండ మాజీ సర్పంచ్ కిషన్ రావు నేతృత్వంలో 50 సంవత్సరాల క్రితం ప్రతిష్ఠించి ఈ ప్రాంత భక్తులకు ఆధ్యాత్మిక దివ్య క్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. ఇట్ ఇస్ సర్ సువ్వొస్తావ వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏడు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. పలు మఠాలకు చెందిన స్వామీజీలతో పాటు గాన కచేరీలు, హరిదాసుల సంకీర్తనలు యజ్ఞ యాగాదులు జరుగుతాయన్నారు. ఇట్ ఇస్వోస్తవ వేడుకల్లో భక్తులు పాల్గొని తమ మానవ జన్మను సార్థకం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భూ శ్రీనివాస సేవా సమితి సభ్యులు సీతారామారావు, జనార్దన్ రావు, ప్రభంజన్ రావు, శ్రీనివాస్, శాంతానంద్ పురోహిత్, భీమసేన చారి, హనుమేష్, ప్రకాష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు



**వేములపల్లి,ఏప్రిల్ 28, మన సాక్షి:**



మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్నేహపూర్వక క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు. క్రీడలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని యువతకు సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి స్నేహాన్ని అలవర్చుకోవాలన్నారు. అంతకుముందు గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు మర్రి యేసురత్నం చిత్రపటానికి పూలమాలవేసి కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం ఎస్ఐని క్రీడాకారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, మరి ఏలియాస్, మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తరి సైదులు, గ్రామ పెద్దలు కందుల పెద్ద నాగిరెడ్డి, బీరవెల్లి సతీష్ రెడ్డి, మర్రి రాజా రత్నం, జిన్నా వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శీలం సైదులు, మర్రి ఆనందం, చంద్రయ్య, వెంకట్ రెడ్డి, అశోక్, కత్తుల సైదులు, శివారెడ్డి, పీఈటీలు దేవేందర్ రెడ్డి, జనార్ధన్, ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గెలిస్తే గర్వం..ఓడితే నిరాశ చెందొద్దు



**శంకర్‌పల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జిపి విలేజ్ ప్రీమియర్ లీగల్ సీజన్ – వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్( బిట్టు), హరీష్ రెడ్డి లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు పాపిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నందు, శివకుమార్, రాజు, శ్రీనివాస్, మల్లేష్, ప్రతాప్, వెంకటేష్, మోహన్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం మృతులకు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

కాశ్మీర్ పహల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని..కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి :**



ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 06 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఏలాంటి ఆవేశాలకు లోనుకారాదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరంగా పనిచేస్తున్నదన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# ప్రజా సమస్యలపై ప్రజావాణి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు అద్దం పట్టేలా ప్రతి నిత్యం శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకొని, తక్షణమే వాటిని నివృత్తి చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలు జగదీశ్వర్ గౌడ్ ను కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో సంబధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తానని, తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇందిరా మహిళా భవన్ ను లైబ్రరీకి కేటాయించాలి



**మల్కాజిగిరి జిల్లా,ఏప్రిల్ 28, మన సాక్షి:**

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ముందు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ గోదుమల రాజుకి మల్కాజిగిరి చౌరస్తా లోని ఇందిరా మహిళభవన్ ను లైబ్రరీ కి కేటాయించాలని వినతిపత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

గత 3 సంవత్సరాలుగా కోరుతున్నపటికి, ప్రజల వద్ద లైబ్రరీ సెస్ వసూలు చేస్తున్నప్పటికి లైబ్రరీ ని పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. లైబ్రరీతో పాటు స్టడీ రూమ్ ఏర్పాటు చేయ్యడం వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా మల్కాజిగిరి పి. హెచ్. సి ఎక్కడో నేరేడిమేట్ లో ఉండటం వల్ల మల్కాజిగిరి ప్రజలు నష్ట పోతున్నారని, వెంటనే మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ఒక భవనాన్ని పి. హెచ్. సి కు కేటాయించాలని డిమాండ్ చేసారు. మహిళలకు, దివ్యంగులకు, బ్రాహ్మనులకు, నాయి బ్రాహ్మణులకు, స్ట్రీట్ లైట్ సిబ్బందికి, ఎంతోమలజీ వారికి భవనాలు కేటాయించాలని కోరారు. అదే విధంగా హార్టికల్చర్ విభాగం పని తీరు అధ్వానంగా ఉందని, గ్రీన్ వేస్ట్ ను ఎత్తడం లేదని, పార్కులలో ఆట వస్తువులు నాసి రకంగా ఉన్నాయని అన్నారు. వెంటనే నాణ్యమైన వస్తువులతో వాటిని రీప్లేస్ చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బక్క నాగరాజ్, సునీల్ యాదవ్, సోమా శ్రీనివాస్, జై కృష్ణ, రవి, నందు యాదవ్, మురళి గౌడ్, జె. వెంకటేష్, ప్రభు గుప్త, వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నూతన కమిటీ సభ్యులకు సన్మానం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. నల్లగండ్ల గ్రామ శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకరోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి, నూతన కమిటీ సభ్యులను వి. జగదీశ్వర్ గౌడ్ సన్మానించారు. నల్లగండ్ల గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం గ్రామస్థులకు భక్తి, శ్రద్ధా కేంద్రంగా ఉందని, ఆలయ అభివృద్ధి కోసం నూతన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు జగదీశ్వర్ గౌడ్. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు చైర్మన్ పురం విజేందర్ రెడ్డి, డైరెక్టర్స్ శోభ, పి. లక్ష్మీ నారాయణ, ఎం శ్రీనివాస్, డి. దయానంద, పి. రమేష్ యాదవ్, టి. శివ కుమార్ గౌడ్. ప్రధాన అర్చకులు సాంగమేశ్వర్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు, అలాగే, భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి జరగాలని, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీకి సూచించారు. భక్తుల విశ్వాసానికి అర్థమైన విధంగా ఆలయ నిర్వహణ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, దయాకర్ యాదవ్, వెంకట్ రెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, మల్లేష్, కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహ రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి..!




**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి:**

నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్ పల్లి గ్రామ శివారులో సోమవారం కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్కోర్స్, నారాయణపేట రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 6 సెల్ ఫోన్లు, నాలుగు బైకులు, 3450/– రూపాయలు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ రాముడు తెలిపారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు


**కొల్చారం, ఏప్రిల్ 28,మన సాక్షి:**



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి, ఏడుపాయల టీ జంక్షన్ వద్ద ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి వాహనాల ధ్రువ పత్రాలను పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. ఈ వాహనాల తనిఖీల్లో పోలీస్ సిబ్బంది శంకర్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి :**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 34 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల, ఏప్రిల్ 28,మన సాక్షి:**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు.

భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ స్థానం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.

వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు.

భూ భారతిలో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి మేడిపల్లి మండల్ తహసీల్దార్ వసంత ఎంపీడీవో. రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ వరి ధాన్యం శుభ్రత యంత్రం పై అవగాహన



**మందమర్రి రూరల్,ఏప్రిల్ 27,మన సాక్షి:**

మండలంలోని సారంగపల్లిలోని వరి కొనుగోలు కేంద్రం వద్ద మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి ఆటోమాటిక్ వరి ధాన్యం శుభ్రత యంత్రంన్నీ.వాడు విధానం.దానిప్రయోజనాలు తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఈఓ ముత్యం తిరుపతి మాట్లాడుతూ,ఈ ఆటొమాటిక్ వరి క్లీనర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ,లక్షెట్టిపెట్ ద్వారా మండలానికి అందజేయడం జరిగింది ఇట్టి యంత్రంను ఉపయోగించి కేవలం ఒక గంట వ్యవధిలో ఒక ఎకరా పొలంలో పండిన ధాన్యాన్ని శుభ్రపరచుకోవచ్చని అన్నారు.ఇట్టి యంత్రానికి అమర్చబడిన పొడవాటి పైపును ధాన్యం కుప్ప వద్ద ఉంచినప్పుడు విద్యుత్ మోటార్ ద్వారా యంత్రం పని చేసి ఫ్యాన్ ద్వారా జాలీల నుండి నాణ్యమైన ధాన్యం ప్రత్యేకంగా వేరు చేయబడి అందులోనుండి తాలు,తప్ప,రాళ్లు, రప్పలు,మట్టి పెల్లలు,వరి గడ్డి వంటివి ప్రత్యేక మార్గం ద్వారా బయటికి వస్తాయని అన్నారు.ఈ విదంగా ఈ యంత్రంను ఉపయోగించి శుభ్రపరచిన వరి ధాన్యం నాణ్యమైనదిగా ఉండడం వలన కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఉండవని,తూకంలో ఎటువంటి హెచ్చులు లేకుండా ధాన్యాన్ని కోనుగోలు కేంద్రం వారు కొనుగోలు చేస్తారని తెలిపారు.కావున రైతులందరు ఈ యంత్రాన్ని వినియోగించుకొని నాణ్యమైన ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించడంలో సహకరించాలని ఏఈఓ సూచించారు.కార్యక్రమంలో విస్తరణ అధికారి కనకరాజు, వరి కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ రాయమల్లు,రైతులు ఫిరోజ్,మధు నయ్య,గౌస్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడే గోడ పత్రికలు విడుదల



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

గచ్చిబౌలి చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు రుద్ర కుమార్ మేడే గోడ పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 1న 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే పోరాట స్ఫూర్తితో ఆనాడు చికాగో నగరంలో1889 మే1 జరిగినటువంటి కార్మిక వర్గ పోరాటంలో ఎనిమిది గంటల పని దినం ఉండాలని వీరోచిత పోరాటంలో ఎంతో మంది ప్రాణ తర్పణం చేశారు ఆ ప్రాణ తర్పంలో వచ్చిన జెండానే ఎర్రజెండా కావున ప్రపంచం మొత్తం మే 1న కార్మికుల పండుగ జరుపుకుంటున్నారు మన దేశంలో కార్మిక వర్గం కూడా మేడే ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బాలు సాంబ వీరేష్ సంతోష్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్ నియామకం



**మందమర్రి రూరల్,ఏప్రిల్ 27, మన సాక్షి:**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ నియమించారు. శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియామక పత్రాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (రి. నెం.1033/77) జాతీయ స్థాయిలో పనిచేస్తున్న ఏకైక సంఘమని 16 రాష్ట్రాల్లో విస్తరించిందని అణగారిన వర్గాలకు అండగా నిలిచేందుకు కృషీ చేస్తుందని అన్నారు. దీనిలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీని నిర్మాణం చేసేందుకు కమిటీలు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐడియాలజీ గ్రామ గ్రామాన తీసుకెళ్లేందుకు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్ ను నియమిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరు మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపెల్లి సతీష్, సీనియర్ నాయలు రాజన్న మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొనగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామకమైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలను ఇచ్చిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్. వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మానసవీణ కూచిపూడి నృత్యం అదుర్స్
### గిన్నిస్ బుక్ వరల్డ్ నుంచి మెడల్ ప్రశంస పత్రం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి :**



కృషిపట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం నేర్చుకోవాలన్న తపన ఉన్న ఆ యువతి కూచిపూడి కళాకారిణిగా రాణిస్తూ డిసెంబర్ 23న హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూచిపూడి లార్జెస్ట్ డాన్స్ లెసన్ కార్యక్రమంలో కూచిపూడి నృత్యంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నుంచి ఉత్తమ మెడల్ ప్రశంసా పత్రం అందుకుంది. జిల్లా కేంద్రానికి చెందిన కడేచూరి శెట్టి మల్లికార్జున్ రజిత దంపతుల మొదటి సంతానమైన కే. మానసవీణ చిన్నప్పటి నుంచి చదువుతోపాటు కూచిపూడి నృత్యంలో రాణిస్తుంది. దీంతోపాటు కరాటేలో బ్లాక్ బెల్ట్ కూడా సంపాదించింది. భారతదేశ సంస్కృతి సంప్రదాయాల్లో ఒకటైన కూచిపూడిని అలవోకగా నేర్చుకుంది. ఎక్కడ పోటీలు జరిగిన పాల్గొని ప్రతిభ కనబరిచి చూపరుల మన్ననలు అందుకోవడం మానసవీణ ప్రత్యేకత. గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూచిపూడి లార్జెస్ట్ డాన్స్ లెసన్ లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల కూచిపూడి కళాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలో ఆయా రాష్ట్రాల నుంచి 4768 మంది కూచిపూడి కళాకారులు పాల్గొనగా నారాయణపేట నుంచి కే మానసవీన పాల్గొంది. పాఠశాల విద్య, పాలిటెక్నిక్, బీటెక్ చదువుతూనే కూచిపూడి నృత్యాన్ని నేటికీ ప్రాక్టీస్ చేస్తూ వివిధ పోటీలలో పాల్గొంటున్నది. ఈ సందర్భంగా కే మానసవీణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రాచీన కళలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని తెలిపింది. ఆమె తల్లిదండ్రులు తనకు ఎంతో ప్రోత్సాహం అందించారని తెలిపింది.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జలమండలి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి,లింగంపల్లి, హాఫీజ్ పెట్ మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు, బస్తి తదితరులు పాల్గొన్నారు.

## చెవుల లింగమ్మ పార్ధీవదేహానికి నివాళి

**తొర్రూర్,ఏప్రిల్ 27,మన సాక్షి:**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన చెవుల లింగమ్మ (70) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ నేపథ్యంలో, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, లింగమ్మ కుమారుడు ఉమా రవీందర్ కు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నాయకులు చెవుల లింగమ్మ మృతి గ్రామానికి తీరనిలోటు, వారు తమ జీవితంలో అనేక మంది సంక్షేమం కోసం పాటుపడ్డారు,అని అన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమండ్ల నరేందర్ రెడ్డి, పెరటి యాకుబ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచ్ సంతోష్, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, గజ్జి దర్గయ్య, ధర్మారపు మహేందర్, బీరెల్లి మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, సింగారపు యాకన్న, గజ్జి నరసయ్య, బుచ్చిరెడ్డి, చిట్టి మల్లా, వెంకన్న, మహబూబ్ రెడ్డి, అంజయ్య, ధర్మారపు యాకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురానిపేట్ పంచాయితీకి వైకుంఠరథం విరాళం



**భీంగల్,ఏప్రిల్ 28,మన సాక్షి:**

భీంగల్ మండలం పురానిపేట్ గ్రామంలో 13 మంది మార్గదర్శి సంఘం ఏర్పాటు చేసి ఊరికే ఆదర్శంగా నిలుస్తున్నారు వీరు 260000 తో ఒక స్వర్గ రథాన్ని తయారు చేయించారు ఎంపీడీవో ని పిలిచి ఎంపీడీవోతో గుమ్మడికాయ కొట్టించి గ్రామపంచాయతీ అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోట శంకర్ మాట్లాడుతూ..... ఊరికి ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో మేము మార్గదర్శి సంఘం ఏర్పాటు చేసి 13 మంది కలిసి రెండు లక్షల అరవై వేలతో స్వర్గ రథాన్ని తయారు చేయించాము ఊర్లో ఇప్పటివరకు స్వర్గ రథం లేదు ఎవరైనా చనిపోతే చాలా ఇబ్బంది అయ్యేది దానిని దృష్టిలో పెట్టుకొని స్వర్గ రథం తయారు చేయించాము దీనిని గ్రామపంచాయతీకి అప్పగించాము మాలాగనే ఎవరైనా ఊరికి ఏదైనా చేస్తారని ఉద్దేశంతో ఉన్నాము ఇవే కాకుండా అనాధ శవాలను దాన సంస్కారాలు స్కూల్లో సేవా కార్యక్రమాలు ఊర్లో ఎవరికి ఆపద వచ్చినా మేము ముందుండి నిలబడతాము. ఊర్లో ఏ కార్యక్రమానికి అయినా చేయడానికి మేము సిద్ధంగా ఉంటాము ఇవే కాకుండా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తాము మమ్మల్ని ఆదర్శంగా తీసుకొని ఎవరైనా యూత్ సభ్యులు సేవా కార్యక్రమాలు పాల్గొనాలని కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట శంకర్,వెల్డింగ్ రవి,ధైడి మురళి,వడ్ల మోహన్,ఆర్ కృష్ణ,లింబాద్రి,ప్రసాద్,జనార్ధన్,దినేష్, సుధాకర్,సాయి,కృష్ణ, మహేందర్,సెక్రటరీ కారబర్,విడిసి అధ్యక్షులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీని కలిసిన హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్



**మల్లాపూర్, ఏప్రిల్28,(మన సాక్షి)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

**జగిత్యాల,ఏప్రిల్ 28,మన సాక్షి:**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్, కాచారం గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలని అన్నారు అలాగే, ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రాక్ సిట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుంద నీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు.ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజనల్ అధికారి జివాకర్ తహసిల్దార్ వసంత ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**చింతపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామానికి చెందిన జూపల్లి ప్రభాకర్ (50 ) సంవత్సరాలు గత కొంతకాలంగా హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం హైదరాబాదులో తాను నిత్యం పనికి వెళ్లే ప్రైవేట్ కంపెనీలో రోజువారీగా విధులకు వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భోజనం చేసిన అనంతరం ఒక్కసారిగా గుండెలో చాతిలో నొప్పి వస్తుందంటూ తోటి వారికి చెప్పాడు. దీంతో వెంటనే గమనించిన కంపెనీ తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అప్పటికి జూపల్లి ప్రభాకర్ స్పృహ కోల్పోయి కుప్పకూలి కింద పడిపోయాడు. వెంటనే గమనించిన తోటి కార్మికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు వదిలాడు. మృతుడికి భార్య ఇరువురు పిల్లలు కలిగి ఉన్నారు. ఆర్థికంగా నిరుపేద కుటుంబానికి చెందిన ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# సమస్యల వలయంలో డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు

**దేవరకొండ,ఏప్రిల్ 28,మన సాక్షి :**





దేవరకొండ పట్టణ శివారులో ఆదర్శ కాలనీలో ఉన్న 6వ బ్లాక్ డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు డ్రైనేజీ మరియు త్రాగు నీటి సమస్య పనులు కాంట్రాక్టర్, అధికారులు పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకు కాంట్రాక్టర్ రాడు..పని చేపియడు... అంటున్నా కాలనీ వాసులు. ఇప్పటివరకు కాంట్రాక్టర్ కి మేము చూడలేదు అని డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు అన్నారు. ఇంతకీ కాంట్రాక్టర్ ఎవరు..? ఎలా ఉంటాడో కూడా తెలియదు అంటున్నా డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు. ఎన్నోసార్లు అధికారులకు డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రాలు అందించిన ప్రయోజనం లేదు అన్నారు.

**రెండు బోర్లు ఉన్న ప్రయోజనం లేదు:**

డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఉంటున్నా బ్లాక్ 6..ఆర్,ఎస్,టి,యు,వి,డబ్ల్యూ. కట్టించిన బ్లాక్ లో త్రాగునీరు మరియు డ్రైనేజీ లేక చాలా ఇబ్బంది పడుతున్నట్లు ప్రజలు తెలిపినారు. త్రాగడానికి నీరు లేకున్నా కనీసం ఇంట్లో ఉపయోగించే బోరు నీళ్లు కూడా ఇవ్వలేని పరిస్థితిలో అక్కడ కాంట్రాక్టర్, అధికారులు ఉన్నారు. ఆరో బ్లాక్ లో రెండు బోర్లు ఉన్న ప్రజలకు నీటి సమస్య పరిష్కరించడం లేదు. అక్కడ బోర్ వెయ్యాలన్న నీరు ఇవ్వాలన్నా డబల్ బెడ్ రూమ్ వాచ్మెన్ చేతులల్లో ఉంటది అంటున్న డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు. అధికారులు ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల సమస్యలను పట్టించుకోని పరిష్కారం చేయాలని బెడ్ రూమ్ కాలనీ వాసులు కోరుతున్నారు. డబల్ బెడ్ రూమ్ 6వ బ్లాక్ అపార్ట్మెంట్ రోడ్డుపై డ్రైనేజీ కోసం తీసిన మట్టి... కాలనీలో వెళ్లడానికి ప్రజలకు ఇబ్బందిగా మారింది. అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్య మరియు డ్రైనేజీ సమస్య, రెండు బోర్లు ఉన్న వాడుకోవడానికి నీళ్లు ఇచ్చే విధంగా సమస్య పరిష్కారం చేయాలని కాలనీవాసులకు అన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి



**నడిగూడెం,ఏప్రిల్ 28,మన సాక్షి:**

ప్రపంచ కార్మికుల పర్వ దినోత్సవం మేడేను మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడలో ఎర్రజెండా ఎగరవేసి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ అధ్యక్షన జరిగిన మండల కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులు, సిపిఎం కార్యకర్తలు, ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను వాడ వాడలా గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగరవేసి జయప్రదం చేయాలని ప్రపంచవ్యాప్తంగా కులాలకి మతాలకి అతీతంగా జరుపుకునే పండుగ మేడే అని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి,శ్రమ దోపిడీ నుండి ప్రజలకు విముక్తి కావాలని పోరాటం చేసిన రోజే మేడే అని ఆయన అన్నారు.మండలంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, మరియు సిపిఎం కార్యకర్తలు మేడే దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మాజీ వైసీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్కే లతీఫ్ బాబు, మల్లె వెంకన్న, పి అనిఫ్, సంపత్ పిచ్చయ్య, కేశ గాని భద్రయ్య, మాతంగి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు

# రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించిన డాక్టర్ సరెండర్

**పెద్దపల్లి,ధర్మారం, ఏప్రిల్ -28:మన సాక్షి,**

రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి.యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని, ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరేండర్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.చంద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వరి పొలం ఎండిపోవడంతో రైతు ఆత్మహత్య

**పెన్ పహాడ్,ఏప్రిల్ 28,మన సాక్షి:**



కాళేశ్వరం జలాలు రాక వరి పొలం ఎండిపోవడంతో గిరిజన రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మేఘ్య తండా లో చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే పెన్పహాడ్ మండలం మేఘ్య తండాకు చెందిన గిరిజన రైతు ఆంగోతు నాగేశ్వరరావు ఆ అలియాస్ నాగు వయస్సు 38 సంవత్సరాలు తనకు ఉన్న రెండెకరాల 20 గుంటల భూమి వరి పంట సాగు వేసినాడు కాళేశ్వరం జలాలు వస్తాయని ఆశతో భూగర్భ జలాలు పెరిగి బోర్లు బావులు పోస్తాయని ఆశతో వరి పొలం నాటు పెట్టినాడు, కాళేశ్వరం జలాలు రాకపోవడంతో పూర్తిగా వరి పొలం ఎండిపోవడంతో లక్ష రూపాయలు అప్పు తీసుకువచ్చి పెట్టుబడి పెట్టి నాడు. వరి పొలం పూర్తిస్థాయిలో ఎండిపోవడంతో మనస్థాపానికి గురైన రైతు ఆంగోతు నాగేశ్వరరావు కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగు లేకపోవడంతో పంట పొలానికి తీసుకువచ్చిన అప్పు తీర్చే మార్గం లేక పోవడంతో పంట నష్టం తట్టు లేక .21వ, తారీఖున ఉదయం 7.30 గంటలకు తన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి నాడు , కొంతసేపటి తర్వాత కుటుంబ సభ్యులు తన తల్లి చూడగా వెంటనే సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ తరలించినారు . అక్కడ చికిత్స పొందుతూ తేదీ 27 రోజున రాత్రి పది గంటల సమయంలో మృతి చెందినట్లుగా వైద్యులు తెలపడంతో , మృతుడు ఆంగోతు నాగేశ్వరరావు భార్య లలిత పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కస్తాల గోపికృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినామని ఎస్సై తెలిపినారు మృతునికి ఇద్దరు మగ పిల్లలు మరి ఒక ఆడపిల్ల సంతానం ఉన్నారని ఆయన తెలిపినారు.

# ప్రజావాణికి 80 దరఖాస్తులు..వెంటనే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట,ఏప్రిల్ 28,మన సాక్షి:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో 80 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అత్యధికంగా భూ సమస్యల పై,హౌజింగ్ పై దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. తాసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొ న్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నవని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 32, హౌజింగ్ 10, మున్సిపాలిటీ 6, డి ఆర్ డి ఏ 4, డి డబ్ల్యు ఓ 3 ఇతర శాఖలకు సంబందించినవి 25 మొత్తం 80 దరఖాస్తులు వచ్చినవని వీటిని త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి ఏం హెచ్ ఓ కోటాచలం, డీ బ్ల్యూఓ నరసింహా రావు, ఎస్ సి కార్పొరేషన్ సంక్షేమ అధికారి లత, ఎల్డియం బాపూజీ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సీపీఓ కిషన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్..ఈతతో సేద తీరుతున్న యువకులు



**రామసముద్రం,ఏప్రిల్ 28,మన సాక్షి :**

అన్నమయ్య జిల్లా మండలంలో ఎండలు ఎక్కువ అవడంతో, పెద్దలు, పిల్లలు బావులు, చెరువు, చిన్న చిన్న కుంట లు దగ్గరకి వెళ్లి ఈతతో సేదతీర్చుకుంటున్నారు. గత 20రోజులుగా ఎండ వేడి అధికంకావడంతో పెద్దలు, పిల్లలు బయట వంచ్చేదుకు భయందోళన చెందుతున్నారు మండలం లో 33నుంచి 36సెంటిగ్రేడ్ లఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ఎండలు ఎక్కువ అవడంతో మండలప్రజలు రోడ్లమీద తిరిగేందు భయపడుతున్నారు. మిట్ట మధ్యాహ్నం సమయంలో మండల కేంద్రంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనపడుతున్నాయి. విద్యార్థులకు వేసవి సెలవలు కావడంతో ఈతకొడుతూ సేద తీరుతున్నారు. మే నెలాఖరు వరకు ఎండలు ఇలానే ఉంటాయని పలువురు చెబుతున్నారు.వేసవి సెలవులు వల్ల పిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# జనఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు

**సూర్యాపేట,ఏప్రిల్ 28,మన సాక్షి:**

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగసభను విజయవంతం చేసిన సూర్యాపేట జిల్లా అన్ని వర్గాల ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లులు సోమవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ సందేశం కాంగ్రెస్ పార్టీ ఆరాచక పాలనను, ఫెయిల్యూర్ ను కళ్ళకు కట్టినట్లుగా వివరించారన్నారు. పోలీసు అధికారులను వారు పెడుతున్న తప్పుడు కేసులను ఎదుర్కొనేందుకు కార్యకర్తలను ఆదుకునేందుకు తాను, లీగల్ సెల్ అండగా ఉంటామని కార్యకర్తలకు, ప్రజలకు భరోసా ఇచ్చారన్నారు. తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని కార్యకర్తలకు, ప్రజలకు భరోసానిస్తూ తప్పులు చేస్తున్న అదికారులను హెచ్చరించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హాజరైన ప్రజలను, కేసీఆర్ మాట్లాడిన మాటలను చూసి బెంబేలెత్తిన కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు మాటలు, అబద్దాల్లో కాంగ్రెస్ నాయకులు ఆరితేరారని ప్రజలు గ్రహించారని ఇకనైనా మీ తప్పుడు మాటలను బంద్ చేసుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సభ గురించి చేస్తున్న ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ప్రజలు మళ్ళీ కేసీఆర్ను కోరుకుంటున్నారని అన్నారు. అందుకే స్వచ్ఛందంగా లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేసి దేశంలోనే ప్రత్యేక చరిత్ర సృష్టించారన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వాతావరణం కూడా సహకరించిందని కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడైన ప్రజల కోసమే పని చేస్తుందన్నారు.

# ఇంటి నిర్మాణాన్ని కూల్చడం అన్యాయం

**సూర్యాపేట,ఏప్రిల్ 28,మన సాక్షి:**



సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ లో 2014 సంవత్సరంలో తాను పుండరీకం ద్వారా డాక్యుమెంట్ నెంబర్ 30.2 చదరపు గజాలను గుండా వెంకన్నకు విక్రయించినట్లు పట్టణానికి చెందిన అనంతుల మల్లీశ్వరి విలేకరుల సమావేశంలో సోమవారం తెలిపారు. ఇదే ఇంటి స్థలాన్ని డాక్యుమెంట్ నెంబర్ 126 98,2017వ సంవత్సరంలో గుండా వెంకన్న, రుద్రంగి కిరణ్ కుమార్ తండ్రి సత్యనారాయణకు విక్రయించినట్లు చెప్పారు. గుండా వెంకన్న, అనంతుల మల్లేశ్వరి నుంచి ఇంటి స్థలాన్ని కొలుగోలు చేసే సమయంలో విద్యానగర్ కు చెందిన ఆంగోతు భావ్ సింగ్ సాక్షిగా డాక్యుమెంట్ పై సంతకం చేశాడని. కానీ ఇటీవల అదే స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా భావ్ సింగ్ ఫిర్యాదు మేరకు రోడ్డు వైపు నిర్మాణం చేస్తున్నారని ఉద్దేశంతో మున్సిపాలిటీ అధికారులు దౌర్జన్యంగా కూల్చివేశారని వాపోయారు. మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం 50 ఫీట్ల రోడ్ ఉండగా 40 ఫీట్ల రోడ్డు వైపున కడుతున్నారనే అక్రమంగా కూల్చివేశారని తమకు న్యాయం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండా వెంకన్న, రుద్రంగి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడికి నిరసనగా.. మృతులకు నివాళులు



**మిర్యాలగూడ,ఏప్రిల్ 28, మన సాక్షి:**

కాశ్మీర్ లో జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా మృతులకు జనయేత్రి ఫౌండేషన్, టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన భారతీయులకు నివాళులు అర్పిస్తూ నిరసన కార్యక్రమాన్ని మిర్యాలగూడలో సోమవారం చైతన్య నగర్ లోని చౌదరి ఫంక్షన్ హాల్ లో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పతంజలి నిత్య యోగా సభ్యులు కూడా భాగస్వామ్యం అయ్యారు.జాతీయ జెండా లు చేతబూని,భారత్ మాతకి జై అనే నినాదంతో క్యాండిల్స్ తో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్,ఫౌండర్ సామాజిక కార్యకర్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ టూరిస్టులపై దాడి పిరికిపందల చర్య అని దమ్ముంటే పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత్ తో ప్రత్యక్ష యుద్ధం చేయాలని,అమాయకుల ప్రాణాలు తీయడం అల్లాకు ఇష్టముండదని అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పవిత్ర గ్రంథం చెబుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారతీయులమైన రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న జనయేత్రీసైనికులు భారత ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికి అయినా సపోర్ట్ చేస్తామని, అవసరమైతే పాకిస్తాన్తో యుద్ధానికి అయినా వెనకాడమని,ప్రాణ త్యాగాల కైనా వెనకాడ పోమని అన్నారు.భారతమాత బిడ్డలమైన నా హిందూ,ముస్లిం సోదరులు మరియు జనేయత్రి సభ్యులు ఈ దేశం కోసం,ఈ మట్టి కోసమే ప్రాణాలర్పిస్తామని,మతాల కోసం కులాల కోసం కాదని భారత్ మాతాకీ జై అని నినాదించారు.ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు అహ్మద్,జిల్లా సెక్రెటరీ తాజ్ బాబా,మరియు జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు అమీర్ అలీ,హుస్సేన్,ప్రవీణ్, శ్రీనివాస్,యాదగిరి,మన్సూర్అలీ,పోగుల సందీప్,షాహీర్,జాకీర్, కొత్తపల్లి సైదులు,నాగేందర్, సుజాత, జ్యోతి, రమ, అలివేలు, కుమారి, బిబి, వరలక్ష్మి,మదీహ,పద్మ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చూడాలి



**శాలిగౌరారం,ఏప్రిల్ 28,మన సాక్షి:**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ నుండి ప్రారంభమై సూరారం, తుర్కపల్లి,శాలిగౌరారం చెరువు వరకు ప్రవహించే హసీఫ్ నహర్ నీటి కాలువను సోమవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాల్వలోని గుర్రపు డెక్క ఆకులను తొలగించి నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చూడాలని, గేట్ల మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, వెంకటర మణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీ,హెల్త్ వర్క్ విభాగాల్లో మైహోంకు బహుమతులు




**మేళ్లచెరువు,ఏప్రిల్ 28,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ,జాతీయ భద్రతా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన వివిధ పోటీలలో సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు లోని మహాసిమెంట్ పరిశ్రమకు పలు అవార్డులు దక్కాయి.ఈ మేరకు సంస్థలో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేసి యూనిట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు మాట్లాడారు.జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో హైదరాబాదు లో నిర్వహించిన వివిధ పోటీల్లో మహాసిమెంట్స్ నుండి బహుమతులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. లేబర్ ఎంప్లాయిమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ,పరిశ్రమల శాఖ డైరక్టర్ రాజగోపాల్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్లు వెల్లడించారు.బహుమతులు అందుకున్న ప్రకాశ్,నాగరాజు, ఓంకార్, నాగేశ్వర్ రావులను ఆయన అభినందించారు.

# కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి



**సూర్యాపేట,ఏప్రిల్ 28,మన సాక్షి:**

చత్తీస్ ఘడ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్టలలో యుద్ధాన్ని తలపిస్తున్నాయని దేశ సరిహద్దుల్లో ఉండే సాయుధ బలగాలను ఆదివాసి గూడాల వెంట మోహరించడాన్ని నిరసిస్తున్నామని వెంటనే భద్రతాబలగాలని వెనక్కి పంపించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పిలుపుమేరకు వామపక్ష పార్టీలతో కలిసి నల్ల జండాలతో, ప్లకార్డులతో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, ,సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి దేవిడ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఐ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి. లింగయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు కోటయ్య, కరీం లుపాల్గొని మాట్లాడుతూ తెలంగాణా-చత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ అన్నారు.ఇప్పటికీ హెలికాప్టర్స్, ఇజ్రాయిల్ నుంచి కొనుగోలు చేసిన డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసి ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దండ వెంకటరెడ్డి, దళిత బహుజన సంఘం నాయకులు వెంకట్ యాదవ్, టి పి టి ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాచూరి ప్రతాప్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏర్పుల వెంకన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్,ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న,పివైఎల్ రాష్ట్ర కోశాధికారి బండి రవి, పి వై ఎల్ జిల్లా నాయకులు దండి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని అణచివేయాలి



**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణచివేయాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పాషా అన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లిలో జమ్మూ కాశ్మీర్ లోని మహాల్గంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా, ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మ శాంతికి నివాళు లర్పిస్తూ చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో సకల మతాలు అన్నదమ్ముల వలె అన్యోన్యంగా బ్రతుకుతున్న సమయంలో పాకిస్తాన్ ఉగ్రమూఖలు అలజడిని సృష్టించడం బాధాకరమన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని సూచించారు. ఉగ్రదాడిలో చనిపోయిన భారతీయులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పించి వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారీ ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా జనరల్ సెక్రెటరీ బండి నరేష్, జున్ను దయ, పెద్ది శెట్టి సత్యనారాయణ, ముస్ని అంజన్, గార్లపాటి శ్రీను, కుంభం గిరి గౌడ్, ఎండి అల్తాఫ్, ఎండి ఆరిఫ్, బీజేవైఎం నాయకుడు నెల్లికంటి గోపి ,ఓర్సు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# కంగ్టిలో సైబర్ నేరాలపై అవగాహన



**కంగ్టి ,ఏప్రిల్ 28,మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో సోమవారం స్థానిక పోలీసులు సైబర్ క్రైమ్, నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచితుల నుంచి ఫోన్ కాల్, మెసేజ్ వస్తే వాటికీ ఎలాంటి ఓటీపీలూ చెప్పొద్దని సూచించారు. అలాగే మీకు లాటరీ వచ్చిందని, ఈ నంబర్‌కు డబ్బులు పంపాలని ఫోన్ వస్తే పోలీసులకు సంప్రదించాలని తెలిపారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ పండరి, రాజకుమార్ సిబ్బంది గ్రామ సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్వాసన





ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

మన సాక్షి https://epaper.manasakshi.in/clip/62694 MANA SAKSHI TELUGU DAILY (27-04-2025)Page 6

**దేవరకొండ,ఏప్రిల్ 28,మన సాక్షి :**

**మనసాక్షి కథనానికి స్పందన**

దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఏరియాలో ఆసుపత్రి ఆవరణలో దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వచ్చింది. వైద్యం కోసం గైనిక్ వార్డు, టీ బి ల్యాబ్ కు వెళ్లాలంటే దుర్వాసనతో రోగులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది అనే వార్తకు అధికారులు వెంటనే మనసాక్షి పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి సమస్య పరిష్కారం చేయడం జరిగింది. పట్టణ ప్రజలు, రోగులు మనసాక్షి పత్రికకు అభినందనలు తెలియజేశారు. సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో మనసాక్షి పత్రిక ముందు ఉంది అని ప్రజలు తెలిపారు.

# బిఆర్ఎస్ బహిరంగ సభ చూసి కాంగ్రెస్ కు బైర్లుకమ్మాయి



**తొర్రూరు,ఏప్రిల్ 28,మన సాక్షి:**

ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కాంగ్రెసోల్లకు బైర్లు కమ్మాయని తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభకు తొర్రూరు మండలం నుండి తరలివచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని"కొన్ని వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలను బెదిరించేందుకు ప్రయత్నించారు. సభకు రవాణా కోసం ఏర్పాటు చేసిన ప్రైవేట్ బస్సులను నిలిపివేయించారు. అయినా కూడా ప్రజలు కేసీఆర్ పేరు వినగానే ఉత్సాహంగా స్వచ్ఛందంగా సభకు హాజరయ్యారు," అని అన్నారు. అదేవిధంగా, వరంగల్ కేంద్రంగా జరిగిన బహిరంగ సభలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో లక్షలాదిమంది కార్యకర్తలు భారీగా తరలివచ్చారని తెలిపారు. "ఒక పిడికెడు మందితో ప్రారంభమైన బిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు రాష్ట్రంలో భారీ బహిరంగ సభలతో కాంగ్రెస్ పార్టీకి భయాన్ని కలిగిస్తోంది," అని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డీటీఓ అధికారులపై ఒత్తిడి తెచ్చి బస్సులను నిలిపివేయించినప్పటికీ, ప్రజల స్ఫూర్తిని ఆపలేకపోయారని మండిపడ్డారు. "మాకు రాజకీయ అనుభవం తక్కువైనా, ఎదురైనా అడ్డంకులను దాటి ముందుకు సాగుతున్నాం. 40 మందికే అనుమతి ఇచ్చి, మిగిలినవారికి నిషేధం విధించారని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదు," అని విమర్శించారు."కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు తట్టుకోలేక వాగుతున్నారు," అంటూ వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్ రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, మనిరాజు, తుర్పటి రవి, శంకర్, జైసింగ్, ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్పుకోండ రమేష్ పాల్గొన్నారు...

# లింగాలలో పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**పెన్ పహాడ్,ఏప్రిల్ 28,మన సాక్షి:**

మండల పరిధిలో లింగాల గ్రామములో పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో పశువులకు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని. కార్యక్రమంలో భాగంగా లింగాల గ్రామములో పశు గర్భస్థ వ్యాధి నివారించడానికి 20 గేదెలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని మరియు 280 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సిబ్బంది ఆలీ, సైదులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మిర్యాలగూడ,ఏప్రిల్ 28, మన సాక్షి:**



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్టు ఎస్ఐ లక్ష్మయ్య పేర్కొన్నారు.సోమవారం కామేపల్లిగూడెం గ్రామానికి చెందిన తిరుపతయ్య.. ఇసుక తరలిస్తుండగా తక్కెలపాడు సమీపంలోని పట్టుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ లో అగ్నిప్రమాదం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 28, మన సాక్షి :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. యూనిట్ వన్ ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా ప్రమాదం సంభవించింది. దాంతో మంటలు చెలరేగాయి. తెల్లవారుజామున బాయిలర్ నుంచి ఆయిల్ లీక్ అయిన విషయాన్ని వర్కర్స్ గమనించక పోవడంతో పక్కనే వెల్డింగ్ చేస్తుండగా మంటలు వ్యాపించాయి. లీకైన ఆయిల్ కారణంగా మంటలు వ్యాపించి భారీగా ఎగిసిపడ్డాయి. వెంటనే ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పేశారు. అయితే మే నెలలో పవర్ ప్లాంట్ ప్రారంభానికి అధికారులు ట్రయల్ చేస్తుండగా ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. దీనివల్ల 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లుగా సమాచారం.

**పరిశీలించిన ఎమ్మెల్యే :**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రమాదంపై తక్షణమే స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్లాంట్ ను పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై అధికారులతో ఆరా తీశారు. యూనిట్ వన్ లోని బాయిలర్ వద్ద గ్యాస్ కట్ ఒత్తిడికి గురై ఆయిల్ లీక్ కావడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు.. వెల్లడించారు.మిగిలిన మూడు బాయిలర్లు రన్ చేయడంలో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు.

# అన్ని చెరువులను సుందరీకరణ: ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువును నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి మాట్లాడుతూ పెద్దకుడి చెరువు,కైదమ్మ కుంట చెరువులలో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది' అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**గుర్రంపోడు, ఏప్రిల్ 28,మన సాక్షి :**

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన షేక్ నాగుల్ సోమవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, సింగం ప్రవీణ్ కుమార్,నాగులవంచ నాగేశ్వర రావు, కూనూరు సైదిరెడ్డి, కామల్ల రాములు, షేక్ సిరాజ్, కుటుంబ సభ్యులు,బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో చెప్పల తిప్పలకు చెక్

## ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పలు భద్రం: టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి

తిరుమల,ఏప్రిల్28: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం. దీంతో.. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్లలో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్‌లో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు.



# రేషన్‌కార్డులు ఉన్నవారికి రెండ్రోజులే గడువు..

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. లేదంటే రేషన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఐదేళ్లలోపు పిల్లలు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు మినహాయింపు ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. గడువు మరోసారి పొడిగించే అవకాశం లేదు.

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు ఉన్నవారికి ముఖ్యమైన గమనిక.. మరో రెండు రోజులే ఛాన్స్ ఉంది.. ఈ నెల 30తో గడువు ముగుస్తోందని ప్రభుత్వం గుర్తు చేస్తోంది.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.రేషన్ కార్డు ఉన్నవారిని ఎలక్ట్రానిక్ పద్ధతిలో గుర్తించడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడు తుందని.. రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి. దీని ద్వారా ప్రభుత్వ పథకాలను నిరంతరాయంగా పొందవచ్చంటున్నారు. ఈకేవైసీ చేయించుకోకపోతే రేషన్‌తో పాటూ ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాని.. అందుకే వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్నవారు ఈకేవైసీ చేసుకోవడానికి రేషన్ షాపులు, మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారి కార్యాలయాల్లో ఈ సదుపాయం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌కార్డుల్లో పేర్లు ఉన్న ఐదేళ్లలోపు పిల్లలు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఈకేవైసీ నుంచి మినహాయింపు ఉంది.. మిగిలినవారు కచ్చితంగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఈకేవైసీ చేయడానికి గడువు కేవలం రెండు రోజులు మాత్రమే ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితే సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించవచ్చు అంటున్నారు.

**2020లో కార్డులు పొందిన వారి పిల్లలకు ఇప్పుడు పదేళ్లు ఉంటాయి కాబట్టి వారంతా ఆధార్ బయోమెట్రిక్ చేసుకోవాలి అని సూచిస్తునారు. కాబట్టి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని కోరుతున్నారు అధికారులు.**

గతంలో చాలా మంది ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, వేరే ప్రాంతాల్లో చదువుకుంటున్నవాళ్లు, అలాగే పరీక్షల వల్ల ఈకేవైసీ చేసుకోలేక పోయారు. వాస్తవానికి మార్చి 31న గడువు ముగియగా.. ప్రజల ఇబ్బందుల్ని గమనించి ఆ గడువును ఈ నెల 30 వరకు పొడిగించింది. ఇటీవల చాలా మంది రేషన్ కార్డుదారులు చనిపోయారు.. వారి పేర్లను ఇంకా తొలగించలేదు. చాలా మంది చిరునామాలు కూడా మారిపోయాయి.. అందుకే ఈకేవైసీ తప్పనిసరి చేశారు. అడ్రస్ మారినప్పటికీ, రేషన్ ఎక్కడ తీసుకుంటున్నారో అక్కడే ఈకేవైసీ చేయించుకోవచ్చు అంటున్నారు అధికారులు.

పాస్ యంత్రాల్లో పెండింగ్ ఉంటే, సంబంధిత వ్యక్తిని పిలిచి ఇప్పటికే ఈ కేవైసీకి సంబంధించిన వేలిముద్రలు వేయిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేసేవారు, విదేశాల్లో చదువుకుంటున్న వారికి కూడా అవకాశం ఇచ్చారు. 2020లో కార్డులు పొందిన వారి పిల్లలకు ఇప్పుడు పదేళ్లు ఉంటాయి కాబట్టి వారంతా ఆధార్ బయోమెట్రిక్ చేసుకోవాలి అని సూచిస్తునారు. కాబట్టి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని కోరుతున్నారు అధికారుల. మరో రెండు రోజులే గడువు ఉంది కాబట్టి ఈ ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని సూచిస్తున్నారు. మరోసారి ఈకేవైసీకి గడువు ఇవ్వరని.. ఈ రెండు రోజులే (ఏప్రిల్ 30 లోగా) ఛాన్స్ ఉంటుందని గుర్తు చేస్తున్నారు.

# వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌తో లేఅవుట్ల అనుమతులు..

ఆంధ్రప్రదేశ్: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించింది. అనుమతులు లేని 870 పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దీని ద్వారా ఈ లేఅవుట్లో ప్లాట్లు కొనుగోలు చేసిన 85 వేల కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. పాత లేఅవుట్లకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అనుమతులు మంజూరు చేయనున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతులు లేని పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం ద్వారా వివిధ పట్టణాభివృద్ధి సంస్థల నుంచి 15 నుంచి 20 ఏళ్ల క్రితం అనుమతులు తీసుకుని, గడువులోగా పనులు పూర్తిచేయని 870 లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేయనున్నారు. ఇందులో అమరావతి పరిధిలోనే ఎక్కువ లేఅవుట్లు ఉన్నాయి. సీఆర్డీఏ పరిధిలో 624 లేఅవుట్లు, వీఎంఆర్డీఏ పరిధిలో 182 లేఅవుట్లు ఉన్నాయి.

అలాగే కర్నూలు, తిరుపతి, శ్రీకాకుళం, పుట్టపర్తి వంటి చోట్ల మిగతా లేఅవుట్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయంతో ఈ లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన సుమారుగా 85 వేల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. ఇంటి నిర్మాణం కోసం గతంలో స్థలాలు కొనుగోలు చేసినప్పటికీ.. లేఅవుట్లకు పర్మిషన్లు లేకపోవటంతో అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అలాంటి వారికి ప్రయోజనం కలగనుంది.



లేఅవుట్ల అభివృద్ధి కోసం అనుమతులు తీసుకున్న తర్వాత.. మూడేళ్లలోగా నిర్దేశించిన పనులు పూర్తి చేయాలి. లేఅవుట్లలో రోడ్డు, కాలువల నిర్మాణంతో పాటుగా లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. ఈ సదుపాయాలన్నీ కల్పించిన తర్వాతే.. మార్ట్‌గేజ్ పెట్టిన ప్లాట్లను పట్టణాభివృద్ధి సంస్థలు విడుదల చేస్తాయి. అయితే ఏపీలో 870 లేఅవుట్లకు పర్మిషన్లు తీసుకున్నా కూడా.. గడువులోగా పనులు పూర్తి చేయలేదు. ఈ 870 లేఅవుట్లలో 85 వేల వరకూ ప్లాట్లు ఉన్నాయి. అయితే పనులు పూర్తి చేయకపోవటంతో మూడేళ్ల తర్వాత ఈ లేఅవుట్ల పర్మిషన్లు రద్దు అయ్యాయి. అయితే మరోసారి ఫీజులు కట్టి పర్మిన్లు పునరుద్ధరించుకునే అవకాశం ఉన్నప్పటికీ.. భారీగా ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు సైతం చెల్లించాల్సి ఉండటంతో వ్యాపారులు ముందుకురాలేదు. దీంతో ఈ లేఅవుట్లలోని 85 వేల ప్లాట్లను కొన్న కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యా.యి.

అనుమతిలేని ప్లాట్లలో ఇళ్లు కట్టుకోవడానికి అధికారులు అనుమతించలేదు. అలాగే బ్యాంకుల్లో రుణం తీసుకోవటానికి ఎల్‌పీ నంబర్ లేకపోవటంతో.. బ్యాంకు అధికారులు ఒప్పుకోలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అనుమతులు పునరుద్ధరించుకునే అవకాశం కల్పించింది. అలాగే డెవలప్‌మెంట్ ఛార్జీలను సైతం మినహాయించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ అధికారులు సూచిస్తున్నారు.

# రామాయణ, భారతాల్ని కించపరిచారా..?



ఆంధ్రప్రదేశ్: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో సోషల్ మీడియాలో దుమారం రేగింది. ఈ నేపథ్యంలో, టీడీపీ అధికార ప్రతినిధి గాయత్రి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఓ ట్విట్టర్ స్పేస్‌లో రామాయణ, మహాభారతాలపై ఆమె చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ నెటిజన్లు ఆమెను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తన వ్యాఖ్యలను కొందరు కావాలనే వక్రీకరిం చారని గాయత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఇంతకూ ఏం జరిగింది అంటే.. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో.. దాని ప్రభావం సోషల్ మీడియాలోనూ కనిపిస్తోంది. భారతీయులు, పాకిస్థానీలు సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఒకరికొకరు తెలియకపోయినా.. సోషల్ మీడియాలో పోస్టులు, కామెంట్ల వార్ నడుపుతున్నారు. ఎక్స్ లాంటి ప్లాట్‌ఫామ్‌లలోనైతే స్పేస్‌లు పెట్టి మరీ ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇలాంటి స్పేస్‌లో.. టీడీపీ అధికార ప్రతినిధి గాయత్రి చేసిన వ్యాఖ్యలపై తెలుగు నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రామాయణ, మహాభారతాలను కించపరిచిన గాయత్రిని అరెస్ట్ చేయాలని.. పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. హోస్ట్, కో హోస్టులు భారతీయుల గురించి, భారతదేశం గురించి అగౌరవపరిచేలా మాట్లాడుతుంటే.. దేశ అంతర్గత రాజకీయాల గురించి అంతర్జాతీయ ఫోరంలో మాట్లాడతావా..? అంటూ గాయత్రిని ప్రశ్నిస్తున్నారు. ట్విటర్ స్పేస్‌లో ఆమె మాట్లాడిన ఆడియో క్లిప్‌లను వైరల్ చేస్తున్నారు. హిందు వార్ అంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ గాయత్రి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేసినట్లు ఓ అడ్వొకేట్ ఎక్స్‌లో పోస్టు చేశారు. రామాయణ, మహాభారతాలపై విమర్శలు చేసినందుకు గానూ గాయత్రి క్షమాపణలు చెప్పాలని హిందూ ఐటీ సెల్ డిమాండ్ చేసింది.

# ఒక్కొక్కరికి రూ.30 లక్షలు ఇవ్వండి.. హైకోర్టు కీలక ఆదేశాలు...

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. పారిశుద్ధ్య కార్మికుల మరణాలపై స్పందిస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలిచింది. 1993 నుండి ఇప్పటి వరకు మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ చనిపోయిన కార్మికుల వివరాలు సేకరించాలని ఆదేశించింది. అంతేకాదు, వారి కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది.. రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికుల మరణాలపై స్పందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలిచింది. 1993 నుంచి ఇప్పటి వరకు మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ ఎంతమంది కార్మికులు చనిపోయారో వివరాలు సేకరించాలని ఆదేశించింది. ఈ మేరకు మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాలని.. విజయవాడలో డ్రైనేజీలు శుభ్రం చేస్తూ కార్మికులు చనిపోతున్నారని ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఆదేశాలు జారీ చేసింది.

విజయవాడ నగరపాలక సంస్థలో కార్మికుల చేతులతో మురుగు శుభ్రం చేయిస్తున్నారని రిటైర్డ్ ఉద్యోగి దాలయ్య కోర్టును ఆశ్రయించారు. 'మాన్యువల్ స్కావెంజర్ల నియామక నిషేధం, పునరావాస చట్టం–2013 నిబంధనలకు విరుద్ధంగా విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మాన్యువల్ స్కావెంజింగ్ అనుసరిస్తున్నారని' పేర్కొన్నారు. వెంటనే దీనిపై స్పందించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం విచారణ చేసింది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది.. రాష్ట్రవ్యాప్తంగా మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ చనిపోయిన కార్మికుల వివరాలు సేకరించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను ఆదేశించింది. కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే సంఘాలను కూడా సంప్రదించాలని సూచించింది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 2023 జులై 15న మ్యాన్‌హోల్‌లో మురుగు తీస్తూ విషవాయువు పీల్చి చనిపోయిన మేడ మాణిక్యాలరావు కుటుంబానికి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే రూ.10 లక్షలు ఇచ్చారు కాబట్టి.. మిగిలిన రూ.20 లక్షలు ఆయన భార్యకు ఇవ్వాలి. అంతేకాదు ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని.. వారి పిల్లలకు మంచి చదువు చెప్పించాలని ఆదేశించింది.. కార్మికులకు నైపుణ్య శిక్షణ కూడా ఇవ్వాలని సూచించింది. ఇవన్నీ రెండు నెలల్లో పూర్తి చేయాలని సీఎస్‌ను హైకోర్టు ఆదేశించింది.

ఇలా పరిహారం విజయవాడకు చెందిన మాణిక్యాలరావుకే పరిమితం కాకూడదని.. ఇలాంటి పరిస్థితుల్లో చనిపోయిన కార్మికులందరికీ వర్తింప జేయాలని కోర్టు తెలిపింది. అందుకే 1993 నుంచి ఇప్పటివరకు మ్యాన్ హోల్స్‌ను శుభ్రం చేస్తూ ఎంతమంది కార్మికులు చనిపోయారో వివరాలు సేకరించాలని ఆదేశించింది. అంతేకాదు 'చనిపోయిన కార్మికులకు బాధ్యులైన అధికారులను గుర్తించి నమోదు చేయాలి.. ప్రమోషన్ అర్హత కోల్పోయేలా చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్‌ను గుర్తించి, వారి నుంచే పరిహారం వసూలు చేయాలి' అని ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను జులై 16కు వాయిదా వేసింది.

# శరీరంపై 53 కత్తిపోట్లు.. పోటుకు రూ.2 లక్షలు..



ఒంగోలు: ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య రాష్ట్రంలో కలకలం రేపింది. ఆయన శరీరంపై 53 కత్తిపోట్లు ఉండటం సంచలనంగా మారింది. ఒక్కో కత్తిపోటుకు రెండు లక్షల రూపాయల ఒప్పందం జరిగిందనే అనుమానాలు ఉన్నాయి. ఈ హత్యకు మూడు నెలల ముందు నుంచే పథకం రచించారని పోలీసులు భావిస్తున్నారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. మరోవైపు హత్యలో కీలకంగా ఉన్నారని అనుమానపడుతున్న వ్యక్తి కోసం హైదరాబాద్, విశాఖలో పోలీసులు గాలిస్తున్నారు.

ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ అయిన వీరయ్య చౌదరిని ఆయన ఆఫీసులోనే దుండగులు దారుణంగా హత్య చేశారు. ముసుగులు వేసుకుని వచ్చిన దుండగులు.. వీరయ్య చౌదరిపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వీరయ్య చౌదరి ఆస్పత్రికి తరలించేలోపు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కాగా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం వీరయ్య చౌదరి హత్యపై స్పందించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు వెళ్లిన చంద్రబాబు.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ క్రమంలోనే వీరయ్య చౌదరి శరీరంపై 53 కత్తిపోట్లు ఉన్నాయంటూ చంద్రబాబు సంచలన విషయాలు బయటపెట్టారు. శరీరంపై 53 కత్తిపోట్లు అంటే ఎంత క్రూరులో అర్థం చేసుకోవాలంటూ చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ క్రమంలోనే వీరయ్య చౌదరి హత్య కేసు విషయంలో మరో కీలక అప్ డేట్ వచ్చింది. వీరయ్య చౌదరి శరీరంపై 53 కత్తిపోట్లు ఉండగా.. కత్తి పోటుకు రూ. 2 లక్షల చొప్పున ఒప్పందం జరిగినట్లు తెలిసింది. దీని కారణంగా దుండగులు అత్యంత దారుణంగా వీరయ్య చౌదరిపై దాడికి తెగబడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరయ్య చౌదరి హత్య కోసం మూడు నెలల ముందే ప్లాన్ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు రెండు వారాల ముందు ఒంగోలుకు చేరుకుని.. శివార్లలోని ఓ లాడ్జిలో మకాం వేసినట్లు భావిస్తున్నారు. ప్లాన్ ప్రకారం రెక్కీ నిర్వహించి వీరయ్య చౌదరిని హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. వీరయ్య చౌదరి హత్య కేసులో కీలకంగా ఉన్న నిందితుడి కోసం విశాఖపట్నం, హైదరాబాద్ ప్రాంతాలలో పోలీసులు గాలిస్తున్నారు.

ఇక వీరయ్య చౌదరి హత్య కేసులో స్థానిక వ్యక్తులే కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమ్మనబ్రోలుకు చెందిన ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. రేషన్ మాఫియా డాన్‌గా చెప్పుకునే ఓ వ్యక్తిని కూడా ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే వీరయ్య చౌదరి హత్యకు సూత్రధారిగా ఉన్న ఓ కీలకమైన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. హత్య సమయంలో అతను హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసింది. ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. దీంతో అతని కోసం విశాఖపట్నం, హైదరాబాద్‌లలో పోలీసులు గాలిస్తున్నారు. అలాగే వీరయ్య చౌదరి హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు భావిస్తున్న ఓ యువకుడి కోసం కూడా పోలీసుల వేట సాగుతోంది.

# ఆ రైల్వేస్టేషన్‌కు మహర్దశ.. కేంద్రం స్పెషల్ ఫోకస్..



రాయనపాడు: కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్ర దేశ్‌లో రైల్వేస్టేషన్‌ల రూపురేఖలు మారిపో తున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఏపీలోని పలు రైల్వేస్టేషన్లను కేంద్రం అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసి ందే. ఈ క్రమంలోనే విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రాయనపాడు రైల్వేస్టేషన్ కొత్త రూపు సంతరించుకు ంటోంది. ఆధునికీకరణ పనులతో రాయనపాడు శాటిలైట్ రైల్వేస్టేషన్ మెరిసిపోతోంది. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలో రాయనపాడు రైల్వేష్టేషన్ ఉంది. విజయవాడ రైల్వేస్టేషన్‌కు రద్దీని నియంత్రించడానికి రాయనపాడు రైల్వేస్టేషన్‌ను రైల్వే శాఖ అభివృద్ధి చేస్తోంది. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన అమరావతి పర్యటనకు రానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మే రెండో తేదీ రాయనపాడు రైల్వేస్టేషన్‌లో మొదటి దశ ఆధునికీకరణ, అభివృద్ధి పనులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారని సమాచారం.రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి అయితే ప్రయాణికులు సులభంగా అమరావతిని చేరుకునే అవకాశం ఉంది. విజయవాడ వెస్ట్ బైపాస్ నుంచి వెంకటాపాలెం సహా ఇతర రాజధాని గ్రామాలకు సులభంగా చేరుకునేందుకు వీలవుతుంది.

రాయనపాడు రైల్వేస్టేషన్‌లో మెరుగైన భద్రత కల్పించేలా, ప్రయాణికుల కోసం ఆధునిక సౌకర్యాలు కల్పించారు. మరోవైపు రూ.12.13 కోట్ల వ్యయంతో రాయనపాడు శాటిలైట్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాయనపాడు రైల్వేస్టేషన్ పెండింగ్ పనులను ఈ ఏడాది ఆఖరిలోగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు రాయనపాడు రైల్వేస్టేషన్‌లో మొత్తం 3 ప్లాట్ ఫామ్‌లు ఉన్నాయి. విజయవాడ జంక్షన్‌కు రాయనపాడు రైల్వే స్టేషన్ కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా నిత్య 20 రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే సికింద్రాబాద్, నాగ్‌పూర్ నుంచి భువనేశ్వర్, విశాఖపట్నం, కలకత్తా వెళ్లే రైళ్లు రాయనపాడు రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే విజయవాడ రైల్వేస్టేషన్ మీద ప్రయాణికుల రద్దీ ఒత్తిడి తగ్గించేందుకు రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నారు.

# ఢిల్లీలో నందమూరి బాలకృష్ణ సెలబ్రేషన్స్..

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈరోజు పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డులను అందజేయనున్నారు. టాలీవుడ్ హీరో నందమూరి బాలకృష్ణ దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్ కు ఎంపికైన సంగతి తెలిసిందే. దీని కోసం బాలయ్య ఇప్పటికే తన ఫ్యామిలీతో కలిసి ఢిల్లీకి చేరుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

నటసింహం నందమూరి బాలకృష్ణ.. 'పద్మభూషణ్ బాలకృష్ణ' అయ్యారు. భారతదేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మభూషణ్ పురస్కారాన్ని ఈరోజు సోమవారం(ఏప్రిల్ 28) ఆయనకు ప్రధానంగా చేయనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బాలయ్య ప్రతిష్టాత్మక అవార్డును అందుకోనున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఒకరైన బాలకృష్ణ.. గత 50 ఏళ్లుగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి సేవలు అందిస్తు న్నారు. సినీరంగంతో పాటుగా రాజకీయ రంగం, సామాజిక సేవలలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తుగా 'పద్మభూషణ్' పురస్కార గౌరవం లభించింది. ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. వారందరినీ ఇవాళ అవార్డులతో సత్కరించనున్నారు. నిన్న ఆదివారం కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులతో కలిసి బాలయ్య సెలబ్రేషన్స్ చేసుకున్నారు. సతీమణి వసుంధర, తనయుడు నందమూరి మోక్షజ్ఞ తేజ, కూతురు తేజస్విని, అల్లుడు భరత్‌లతో పాటుగా కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. బాలకృష్ణతో కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బాలకృష్ణ ఇవాళ పద్మభూషణ్ అందుకుంటున్న తరుణంలో సినీ రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు..



తిరుపతి: తిరుపతి జిల్లా పాకాల మండలంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. పాకాల మండలం తోటపల్లిలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై ఈ ప్రమాద ఘటన చోటుచేసుకుంది. అయితే కారు అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెప్తున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. తిరుపతి జిల్లా పాకాల మండలంలోని తోటపల్లి వద్ద కారు కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటన లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపైన ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న కారు.. అదుపు తప్పి ముందు వెళ్తున్న కంటైనర్ ఢీకొని, దాని కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులోని ఐదుగురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. బాధితులు అందరూ తమిళనాడులోని కృష్ణగిరి ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

**వరుస చోరీలు.. బెంబేలెత్తిపోయిన ఊరి జనం..**

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని సంక్రాంతి పల్లెలో శనివారం వరుస చోరీలు జరిగాయి. శనివారం అర్ధరాత్రి వరుసగా ఐదిళ్లలో దొంగలు పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంక్రాంతిపల్లెకు చెందిన ఓమేష్, అతడి కుటుంబం శనివారం రాత్రి ఇంటికి తాళం వేసి మిద్దెపై నిద్రపోతున్నారు. ఈ సమయంలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బీరువాను ఇంటికి దూరంగా తీసుకెళ్లిన దొంగలు.. బీరువా పగలగొట్టి అందులోని 50 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేశారు.

ఆ తర్వాత ఆ పక్కనే ఉన్న రాము అనే వ్యక్తి ఇంట్లోకి దొంగలు ప్రవేశించారు. ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాను దూరంగా తీసుకెళ్లి.. అందులో ని 23 గ్రాముల బంగారు నగలను చోరీ చేశారు. ఆ తర్వాత సంక్రాంతిపల్లె ఎస్సీ కాలనీలోకి చొరబడ్డారు. ఎస్సీ కాలనీలోని మూడు ఇళ్లకు తాళం వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు. వీరి ఇళ్ల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అయిత వారి ఇంట్లో విలువైన వస్తువులు దొరక్కపోవడంతో వట్టి చేతులతో వెనుదిరిగారు. ఉదయాన్నే చోరీలు జరిగిన విషయాన్ని గుర్తించిన ఇళ్ల యజమానులు... పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వేలిముద్ర నిపుణుల సాయంతో ఆధారాలు సేకరించారు. దొంగలను కనిపెట్టే పనిలో పడ్డారు.

# 3 సీఎస్‌గా రిటైర్ అయిన వెంటనే, ఉత్తర్వులు జారీ

తెలంగాణ: తెలంగాణ సీఎస్ శాంతి కుమారి ఈ నెలాఖరున రిటైర్ కానున్నారు. ఆమె స్థానంలో సీనియర్ ఐఏఎస్ కె. రామకృష్ణారావు సీఎస్ బాధ్యతలు చేపడతారు. రిటైర్ అయిన వెంటనే శాంతి కుమారిని వైస్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణ సీఎస్ శాంతి కుమారి ఈనెలాఖరున రిటైర్ కానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆమె స్థానంలో కొత్త సీఎస్‌గా సీనియర్ ఐఏఎస్ రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరించనున్నారు. అయితే శాంతి కుమారికి రేవంత్ సర్కార్ కొత్త బాధ్యతలు అప్పగించింది. ఆమెను వైస్ చైర్‌పర్సన్‌గా నియమించారు. సీఎస్‌గా శాంతి కుమార్ రిటైర్ అయిన వెంటనే.. కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు సర్కార్ ఉత్తర్వులు జారీ చేశారు.

1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి తన సుదీర్ఘమైన కెరీర్‌లో అనేక కీలకమైన ప్రభుత్వ పదవులను నిర్వహించారు. వివిధ జిల్లాలకు కలెక్టర్‌గా, ఇతర ముఖ్యమైన పరిపాలనా పదవులు కూడా నిర్వహించారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో వైద్యారోగ్య శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఆమె విశేష కృషి చేశారు. కమిషనర్, వాణిజ్య పన్నుల శాఖ, ఈ కీలకమైన రెవెన్యూ శాఖకు ఆమె కమిషనర్‌గా పనిచేశారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితు లవ్వడా నికి ముందు.. అటవీ, పర్యావరణ శాఖకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. జనవరి 12, 2023న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎస్‌గా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రానికి మొట్టమొదటి మహిళా ప్రధాన కార్యదర్శి శాంతి కుమారే కావటం విశేషం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమెను మారుస్తారనే ప్రచారం జరిగినా.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఆమెనే సీఎస్‌గా కొనసాగించారు. తాజాగా ఆమె సేవలను వినియోగించుకోవాలని భావించి వైస్ చైర్‌పర్సన్‌గా నియమించారు. ఇక తెలంగాణ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె. రామకృష్ణ రావు ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రామకృష్ణరావుకు అభినందనలు తెలియజేశారు. శాంతి కుమారి రిరైట్ అయిన వెంటనే రామకృష్ణా రావు సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. 1990 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావు.. ప్రస్తుతం ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పని చేస్తున్నారు.

1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి తన సుదీర్ఘమైన కెరీర్‌లో అనేక కీలకమైన ప్రభుత్వ పదవులను నిర్వహించారు.



# వెర్రి వేయి రకాలు అంటే ఇదే..

తెలంగాణ: సోషల్ మీడియాలో పాపులర్ కావాలనే ఉద్దేశంతో కొందరు యువత ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారు. గంజాయి వాడకాన్ని ప్రోత్సహిస్తూ ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై సీనియర్ ఐఏఎస్ సజ్జనార్ తీవ్రంగా స్పందిస్తూ.. ఇలాంటి మానసిక రోగుల నుంచి ప్రజలు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు సైతం డిమాండ్ చేస్తున్నారు.

సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలనే ఉద్దేశ్యంతో కొందరు యువత చేసే పనులు ఆందోళన కలిగిస్తున్నాయి. హద్దులు దాటి పిచ్చి వేషాలు వేయడమే కాకుండా, చట్టవిరుద్ధమైన చర్యలకు కూడా పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో త్వరగా పాపులర్ అవ్వాలనే కోరిక, ఎక్కువ లైకులు, ఫాలోవర్లను పొందాలనే ఆత్రుత వారిని ఇలాంటి విపరీతమైన పనులు చేయడానికి ప్రేరేపిస్తోంది. ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించడానికి కొందరు అసాధారణమైన, కొన్నిసార్లు ప్రమాదకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారు. చట్టవిరుద్ధమైన పనులు చేస్తూ.. ఇతరులకు తప్పుడు సంకేతాలు పంపుతున్నారు. తాజాగా అందుకు సంబంధించిన ఓ వీడియోను టీజీఎస్ఆర్టీసీ ఎండీ, సీనియర్ ఐఏఎస్ సజ్జనార్ ట్వీట్ చేశారు.

ఆ వీడియోలో ఓ యువకుడి బైక్‌పై కూర్చొని ఉండగా.. అతడి దగ్గరకి ఓ స్నేహితుడు వస్తాడు. గంజాయి తీసుకొచ్చి తాగాలని సూచిస్తాడు. అయితే ఆ యువకుడు తనకు అలవాటు లేదని వద్దని తిరస్కరిస్తాడు. అయినా వదలిపెట్టకుండా బలవంతంగా గంజాయి ఇస్తాడు. గంజాయి సేవించిన తర్వాత సదరు యువకుడు పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తుంటాడు. తనను 200 ఏళ్ల క్రితం 2000 మంది కలిసి చంపారని.. తాను ఇప్పుడు ఆ 2000 వేల మందిని చంపుతానంటూ పిచ్చగా వాగుతాడు. దీంతో గంజాయి ఇచ్చిన స్నేహితుడు 'వీడికి అనవసరంగా గంజాయి ఇచ్చాను..? బుర్ర పాడు చేస్తున్నాడు.' అంటూ తల పట్టుకొని కూర్చుంటాడు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కాగా.. సజ్జనార్ ఘాటుగా ట్వీట్ చేశారు. వెర్రి వేయి రకాలు అంటే ఇదేనని.. ఇలాంటి మానసిక రోగులకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

'పిచ్చి పలురకాలు.. వెర్రి వేయి రకాలు.. అంటే ఇదే! సోషల్ మీడియాలో పాపులర్ కావడానికి ఎంతకైనా తెగిస్తారా!?



# సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

## సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్

## హెచ్‌ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.



# లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం



రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్



# మామిడి రైతులకు తీపి కబురు.. సర్కార్ కీలక నిర్ణయం...

తెలంగాణ: తెలంగాణ మామిడి రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలో పండించే మామిడి పండ్లను శుద్ధి చేసి 'తెలంగాణ బ్రాండ్' పేరుతో నేరుగా విదేశాలకు ఎగుమతించే మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఉద్యానశాఖ రూ.35 కోట్లు కేటాయించింది. ఈ నిర్ణయం ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు లాభం చేకూరనుంది. బాటసింగారం, కోహెడ వంటి ప్రాంతాల్లో ఆధునిక ప్యాక్‌హౌస్‌లు ఏర్పాటు చేయనున్నారు.

తెలంగాణ మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో పండించే మామిడి పండ్లను శుద్ధి చేసి, తెలంగాణ బ్రాండ్ పేరుతో రైతులే నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉద్యానశాఖ రూ.35 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు రూపొందించింది. తెలంగాణ మామిడికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. రాష్ట్రంలో ఏటా సుమారు ఆరు వేల టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుండగా.. అందులో వెయ్యి టన్నుల వరకు ప్రైవేటు కంపెనీల ద్వారా ముంబై, బెంగళూరుల మీదుగా విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఈ క్రమంలో మధ్యవర్తులు లాభాలు గడిస్తుండటంతో, రైతులకు సరైన ఆదాయం అందడం లేదు.

ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఎగుమతులకు అవసరమైన అత్యాధునిక శుద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. దీనిలో భాగంగా, మామిడిపై ఉండే పురుగులను తొలగించే రేడియేషన్ ప్రక్రియ కోసం రూ.24 కోట్లతో అటామిక్ రీసెర్చ్ ఎనర్జీ యంత్రం, పండ్లను మెరిసేలా చేసే వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.5 కోట్లు, మామిడిని మగ్గబెట్టే హాట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.3 కోట్లు, నిల్వ కోసం కోల్డ్ రూమ్స్‌కు రూ.4 కోట్లు మరియు ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్ కోసం రూ.2 కోట్లు కేటాయించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బాటసింగారం పండ్ల మార్కెట్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్‌లను ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో కోహెడ అంతర్జాతీయ మార్కెట్ ప్రారంభమయ్యాక అక్కడ కూడా పదికి పైగా అత్యాధునిక ప్యాక్‌హౌస్‌లను నెలకొల్పాలని ఉద్యానశాఖ యోచిస్తోంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ మామిడి రైతులు నేరుగా అంతర్జాతీయ మార్కెట్‌లోకి ప్రవేశించి అధిక లాభాలు పొందడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా, తెలంగాణ మామిడి బ్రాండ్‌కు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మామిడి రైతులకు నిజంగా ఒక తీపి కబురు. తెలంగాణలో ప్రధానంగా హిమాయత్, బంగినపల్లి, దశేరి వంటి రకాలు పండుతాయి. వీటికి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులకు అండగా నిలుస్తోంది. తాజాగా నిర్ణయం వారి ఆదాయాన్ని మరింత పెంచనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. ప్యాక్‌హౌస్‌లలో, ఎగుమతి ప్రక్రియలో అనేక మందికి ఉపాధి దొరకనుంది.

# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

హైదరాబాద్: తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి



వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు.

# కళ్లుచేదిరేలా కాళేశ్వరం హరిరామ్ అక్రమాస్తులు..



తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్సీగా పని చేసిన భూక్యా హరిరామ్ అక్రమాస్తుల లెక్క తేలుతోంది. 14 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా.. దాదాపు రూ.300 కోట్ల అక్రమ ఆస్తులను గుర్తించారు. షేక్‌పేట, కొండాపూర్, మాదాపూర్‌తో పాటుగా.. ఏపీ రాజధాని అమరావతిలోనూ అక్రమాస్తులు గుర్తించారు. హరిరామ్ బ్యాంక్ లాకర్లు తెరవడానికి ఏసీబీ కోర్టు అనుమతి కోరనుంది.

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం ఆరోపిస్తున్న సంగతి తెలిసందే. ఇటీవల నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ ప్రాజెక్టుపై నివేదిక విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజనీర్-ఇన్-చీఫ్ గా పని చేసిన భూక్యా హరిరామ్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పనలో మార్పులు జరగడానికి, భారీ అవినీతికి హరిరామ్ ముఖ్య పాత్ర పోషించారనే ఆరోపణలు ఉన్నాయి. ఏసీబీ అధికారులు హరిరామ్, ఆయన బంధువులకు సంబంధిం చిన దాదాపు 14 ప్రాంతాల్లో ఇటీవల సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సుమారు రూ. 300 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించినట్లు సమాచారం. వీటిలో విల్లాలు, ఫ్లాట్లు, వాణిజ్య స్థలాలు, వ్యవసాయ భూములు, ఇతర ఆస్తులు ఉన్నాయి. సోదాల్లో స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల ఆధారంగా వాటిని ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం అంచనా వేస్తున్నారు. హరిరామ్ భార్య అనిత కూడా అక్రమాస్తుల కేసులో ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు లభించాయి. ఆమెపై ప్రత్యేకంగా కేసు నమోదు చేసే అవకాశం ఉంది.

సోదాల్లో భాగంగా షేక్‌పేట, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, నార్సింగిలో ఫ్లాట్లు, ఏపీ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం, మర్కుక్ మండలంలో 28 ఎకరాల వ్యవసాయ భూమి, పటాన్‌చెరులో భూములు, శ్రీనగర్ కాలనీలో ఇండ్లు, బొమ్మలరామారంలో మామిడి తోట, ఫామ్‌హౌస్, కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న భవనం తదితర ఆస్తులను గుర్తించారు. మూడు బ్యాంక్ లాకర్లు కూడా గుర్తించారు. కొన్ని ఆస్తులు బినామీల పేర్లపై ఉన్నట్లు తేలింది. ఇప్పటివరకు నలుగురు బినామీల వివరాలను ఏసీబీ సేకరించగా.. మిగతావారి వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతోంది. జలసౌధ కార్యాలయం, హరిరామ్ ఇంట్లో లభించిన డాక్యుమెంట్లను ఒక ప్రత్యేక బృందం పరిశీలిస్తోంది. ఇక హరిరామ్‌ను ఆదివారం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆ తర్వాత కోర్టులో హాజరుపరచగా.. న్యాయ మూర్తి ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. హరిరామ్ కస్టడీ కోసం నేడు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయనుంది. బ్యాంక్ లాకర్లను తెరవడానికి కూడా కోర్టు అనుమతి కోరనున్నారు.

# బ్యాంక్ లిఫ్ట్‌లో వ్యక్తి హత్య..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని హిమాయత్ నగర్‌లో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ భవనం ఒక్కసారిగా విషాదానికి నిలయంగా మారింది. బ్యాంకు భవనంలోని లిఫ్ట్‌లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు అతన్ని హత్య చేసి.. మృతదేహాన్ని లిఫ్ట్‌లో వదిలి వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించి హత్యకు సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నారు. లిఫ్ట్‌ను పూర్తిగా పరిశీలించి.. వేలిముద్రలు, ఇతర కీలకమైన ఆధారాలను భద్రపరిచే ప్రయత్నం చేస్తున్నారు. హత్య జరిగిన తీరును బట్టి.. ఇది పథకం ప్రకారం చేసిన హత్యగా పోలీసులు భావిస్తున్నారు. మృతుడిని ఎక్కడ హత్య చేశారు, ఎలా లిఫ్ట్‌లోకి తీసుకొచ్చారు అనే విషయాలపై పోలీసులు దృష్టి సారించారు.

ఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకుని.. సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. హత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు. మృతుడు ఎవరు, అతనికి ఎవరితో శత్రుత్వం ఉంది, హత్యకు గల మోటివ్ ఏమిటనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. బ్యాంకు సిబ్బందిని , స్థానికులను కూడా విచారించి సమాచారం సేకరిస్తున్నారు.

ఈ ఘటన హిమాయత్ నగర్ వంటి రద్దీ ప్రాంతంలో జరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఒక బ్యాంకు భవనంలో హత్య జరగడం భద్రతాపరమైన లోపాలను ఎత్తిచూపుతోంది. పోలీసులు బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలిస్తున్నారు. హత్య జరిగిన సమయంలో బ్యాంకులో ఎవరు ఉన్నారు..? బయటి వ్యక్తులు ఎవరైనా లోపలికి వచ్చారా అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కేసును పోలీసులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని.. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇస్తున్నారు. మృతుడి వివరాలు తెలిస్తే కేసు దర్యాప్తు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.

# భద్రాద్రి రామయ్య భక్తులకు ఇక ఆ టెన్షన్ అక్కర్లేదు..

భద్రాచలం: రామాలయ అన్నదాన సత్రం సమీపంలోని స్టేడియం కింద ఉన్న శౌచాలయాలు ప్రస్తుతం వినియోగంలో లేవు. పడమర మెట్ల మార్గంలో మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా ఉన్న మరుగుదొడ్లను గతంలో ఉచితంగా వినియోగించుకునేవారు. రోజుకు 300 మందికి పైగా భక్తులు వీటిని ఉపయోగించేవారు. అయితే ఆలయ పరిసరాల్లో శౌచాలయాల నిర్వహణ సరిగా లేదనే విమర్శల నేపథ్యంలో.. ఉన్నవాటిని మెరుగుపరిచి వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పడమర మెట్ల మార్గంలోని మరుగుదొడ్ల నిర్వహణను 'పే అండ్ యూజ్' విధానంలో ఒక గుత్తేదారుకు అప్పగించారు. దీని ప్రకారం, గుత్తేదారు ఏడాదికి ఆలయానికి రూ. 50 వేలు చెల్లించాడు. పే అండ్ యూజ్ కింద భక్తుల నుంచి మూత్ర విసర్జనకు రూ. 5, మరుగుదొడ్డి వినియోగానికి రూ. 10 వసూలు చేస్తున్నారు. అయితే గతంలో ఉచితంగా అందుబాటులో ఉన్న మరుగుదొడ్లను ప్రైవేటు వారికి అప్పగించడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీఐపీ మెట్ల మార్గంలోని పాత ధర్మకర్తల మండలి భవనంలో రెండు శౌచాలయాలు ఉండగా, అందులో ఒకటి మాత్రమే భక్తులకు అందుబాటులో ఉంది. మరొకటి ప్రముఖుల కోసం రిజర్వ్ చేశారు. నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నందున.. అన్ని మరుగుదొడ్లను వినియోగంలోకి తేవడంతో పాటు రద్దీగా ఉండే రామాలయం-శివాలయం మార్గం, కల్యాణ మండపం ఆవరణ వంటి ప్రాంతాల్లో అదనంగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

ఈ సమస్యపై స్పందించిన ఆలయ ఈఈ రవీంద్రనాథ్.. మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. వాటి నిర్వహణను గుత్తేదారుకు అప్పగించినప్పటికీ.. ఆలయ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అయితే ఉచిత వినియోగం రద్దు చేసి రుసుములు వసూలు చేయడంపై భక్తుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.